# సృష్టిలోంచి ఒక్కొక్క మెట్టుగా ప్రోగ్రాం -2

**అనౌన్సర్:** ఈరోజు John Ankerberg show లో సైన్సును బట్టి తమ క్రైస్తవ విశ్వాసాన్ని వదిలిన ప్రజలకు మేము తగిన జవాబులు చెప్పబోతున్నాము. సైన్సు పరిశోధనలను బట్టి, సృష్టిని గురించి బైబిలు చెబుతున్న వివరాలు నేటి సైన్సులో పొంతన లేకుండా ఉన్నావని మీరు తలంచవచ్చు. ఐతే ఈ ధారావాహికలో, ఇటీవలి సైన్సు సాక్ష్యాలు మిమ్మల్ని క్రీస్తు విశ్వాసంలోకి నడిపిస్తాయని నిరూపిస్తాం. అంతేకాక, లేఖనాలకు, సైన్సుకు మధ్య అంగీకారం కుదరాలా? అనే ప్రశ్నకు కూడా మేము ఈ కార్యక్రమంలో తగిన జవాబునివ్వబోతున్నాం.

**డాక్టర్ వాల్టర్ కైసర్:** కుదరాలి, ఎందుకంటే రెండిటి రచయిత ఒక్కడే. మీరొక ఇంజనీర్ నిర్మించిన భవనాన్ని చూసారనుకోండి, అదే వ్యక్తి నిర్మించిన మరో భవనాన్ని చూసి, మీరు, ఇది frank నిర్మించిన భవనమంటారు. ఎదుటి విశ్వాన్ని చూడండి. ఇది దేవుని నిర్మాణం. ఇది made in usa కాదు, దేవుడు నిర్మించినది. లేఖనాలను చూడండి, అవీ దేవుని వద్ద నుండి వచ్చాయి. ఇక్కడ, రచయిత ఒక్కడే, వివరణ చెప్పేవారు మారొచ్చు. అభిప్రాయబేధాలు రావచ్చు, సాక్ష్యం మాత్రం మారదు. సత్యం మారదు. సత్యం, అదే ప్రభువు వద్ద నుండి వస్తుంది.

**అనౌన్సర్:** ఈనాటి మన అతిధి Dr. Hugh Ross, ఖగోళశాస్త్రంలో Toronto University లో Ph.D ని పొంది, Doctorate తర్వాత Cal Tech లో రీసెర్చి చేసారు. ఇటీవలి గ్రంధం Navigating Genesis తో పాటు అనేక గ్రంధాలు రచించారు. హెబ్రీ పండితుడ్ Dr. Walter Kaiser కూడా మాట్లాడబోతున్నాడు. పాత

నిబంధనలోనూ, హీబ్రూ బాషలోను ఇతడు ప్రపంచప్రఖ్యాత పండితులలో ఒకనిగా పరిగణించబడుతున్నాడు ఈ John Ankerberg ప్రత్యేక కార్యక్రమంలో, ఇటీవలి సైన్సు సాక్ష్యాధారాలు, ఆదికాండం ఒకటీ, రెండు అధ్యాయాలకు ఏ విధంగా అనుగుణ్యంగా ఉన్నాయో వీరిక్కడ మాట్లాడుతుండగా తెలుసుకోండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. ఈరోజొక చక్కని అంశాన్ని చర్చిస్తున్నాం. ఈనాటి మన అతిధి ఖగోళశాస్త్రజ్ఞుడు డాక్టర్. హగ్ రాస్. దేవుడు మనం నివసించే ఈ జగత్తును సృష్టించి, శ్రుతిచేసిన వివరాలను తెలిపే, 'సృష్టివైపుకి ప్రయాణం' అనే డాక్యుమెంటరీ చిత్రంలోనుండి దృశ్యాలను గత వారాలలో చూపిస్తున్నాము. ఇది నిజంగా అద్భుతం. ఆదికాండం ఒకటి, రెండు అధ్యాయాలలో దేవుడిచ్చిన సమాచారాన్ని నేడు చూడబోతున్నాం. బైబిలులో దేవుడిచ్చిన మొదటి మాట తోటి ఈ ప్రోగ్రాంను ప్రారంభించుకుందాం. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెననేమాట. ఈ తేలిక మాటల నిండుగా గొప్ప సైన్సు సమాచారం ఉన్నది. మా స్నేహితుడు, హిబ్రూ పండితుడు Dr. Walter Kaiser తో ఈ డాక్యుమెంటరీని చర్చిస్తాం. ఇతడు సుప్రసిద్ధుడు. ఈ మాటల్ని హిబ్రూ భాషలోంచి అనువదిస్తే వచ్చే అర్థాన్ని వివరించమని అతణ్ణి అడిగాం. ఇది అతడి జవాబు, వినండి.

## "సైన్సునూ, బైబిలునూ గురించిన మహాచర్చ"

**డాక్టర్ వాల్టర్ కైసర్:** Thans, John. ఈ వచనం ప్రారంభం గురించి వివరిస్తూ ఉన్నది. వచనం, 'ఆదియందు' అంటున్నది. లేఖనాల్లో తప్పులు లేవని నమ్మేవారందరు జగత్తు ఇక్కడే ప్రారంభమైందని గుర్తించాలి. వాక్యంలోని మిగతా భాగం "భూమ్యాకాశములు" బైబిలు పదం జగత్తును సూచిస్తున్నాయి. దీన్ని

మేము `hendiadys' అంటాం. HIN ఒకటి; DIA నుండి; DYS రెండు. ఒక అంశం రెండు పదాల్లో తెలుపబడింది. జగత్తు, భూమ్యాకాశములలో తెలుపబడింది, సృష్టికార్యం మొత్తం ఆదియందు జరిగింది. ఎవరు చేసారు? దేవుడు, దేవుడు సృష్టించాడు. దేవుడే సృష్టించాడనే BARAH అనే పదం 45 సార్లు వాడబడింది, మరొకటికాదు; చేయడం, రూపొందించడం వంటి ఇతర పదాలు కూడా ఉన్నాయి. BARAH మనుషుల విషయంలో వాడబడలేదు. దీనిలో ఇతరులు సృష్టించినట్లు కూడా ఎక్కడా వ్రాయబడలేదు. కనుక ఈ జగత్తు పరిపూర్ణప్రారంభాన్ని మనం పూర్తిగా నమ్మాలి. దీనిని దేవుడే ప్రారంభించగా ఇది పూర్తి జగత్తును కమ్మినదని నమ్మాలి. ఆ తరువాత రెండవ వచనం భూమిని గురించి చెపుతున్నది. ఆదికాండం మొత్తం, మొదట పెద్ద అంశం జగత్తును గురించి చెపుతుంది. తరువాత, భూమిని గురించి చెప్తున్నది. ఇప్పుడు మనం భూమిపై దృష్టిని కేంద్రీకరిస్తాం. కనుక, మనం ఎంత వెనక్కు వెళ్లినా, అది "ఆది యందే". ఇప్పుడు క్రైస్తవులు బలంగా బల్లగుద్ది, "ఔను, అది యందు అని ధైర్యంగా చెప్పాలి. ఇది బైబిలు యొక్క తేదీ.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మరి, Hugh, ఆదికాండం ఒకటీ, ఒకటి గురించి డాక్టర్ కైసర్ చెప్పినది వినిన తర్వాత, ఖగోళశాస్త్రం దీన్నెందుకు ఆదరిస్తున్నదో చెప్పండి, ఇంకా అనేక సంగతులున్నాయి.

డా. హ్యూగ్ రాస్ సృష్టి సిద్ధాంతాన్ని గురించి, అనగా ex nihilo గురించి Walt Kaiser మాట్లాడుతున్నాడు, శూన్యంలోంచి దేవుడు విశ్వాన్ని సృష్టించగా, పదార్థం రోదసి, కాలములు అన్నీ ఒక్క క్షణంలో సృష్టించబడటం జగత్తును గురించిన సరియైన అవగాహన ఇదేనని ఖగోళశాస్త్రజ్ఞులు కనుగొన్నారు. సమసామాన్య సంబంధాన్ని గురించిన సిద్ధాంతాలు. రోదసి, కాలపు సిద్ధాంతాలు, పరిశోధనలు, అన్నీ అల్పమైన కాలప్రారంభాన్ని సూచిస్తున్నాయి. ఈ ప్రారంభంలో పదార్థం, శక్తీ ఇమిడి ఉండటమేకాక, రోదసి, శక్తి ఇమిడి ఉన్నాయి. ఈ రోదసి,

కాలముల సిద్ధాంతాలను బట్టి నాస్తికులైన శాస్త్రజ్ఞులుకూడా సృష్టికి దేవునితో సంబంధమున్నదని ఒప్పుకోక తప్పదని చెప్తున్నారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఔను, నిజంగా ఉన్న దేవుడు జగత్తును సృష్టించాడు. ఇప్పుడు, వెనక్కెళదాం. గతంలో మీరీ అంశాల్ని పరిశీలిస్తున్నప్పుడు క్రైస్తవేతరునిగా ఉన్నారు. ఆకాలంలో ఈ అంశాల్ని పరిశీలిస్తున్నప్పుడు, ఒకేసారి ఇదంతా ప్రారంభమైనదనే సంగతిపై సైన్సు దృష్టిని నిలపలేదు. సైంటిస్టుల్లో ఎన్నో అభిప్రాయబేధాలు, ఎప్పుడూ ఈ అంశాన్ని గురించి తగవులాడుకుంటూ ఉండేవారు, మీరు కొన్ని సాక్ష్యాధారాలను చెప్పారు. దీని అర్థాన్ని వివరించండి. జగత్తు సృష్టిని గురించి వారెందుకు ఇంత తీవ్రంగా పోరాడుతున్నారు?

డా. హగ్ రాస్ రెండు కారణాలు. జగత్తుకు ఈ రోదసి, కాలపు ప్రారంభమున్నట్లైతే, రోదసికీ, కాలానికీ వెలుపల దీనినంతటిని సృష్టించిన వ్యక్తి ఒకరు తప్పక ఉండి ఉండాలని ఈ శాస్త్రజ్ఞులు గుర్తించారు. ఇది బైబిలులోని దేవుని చూపిస్తున్నది. ఈ సమాచారం కొందరికి నచ్చలేదు. వీరికి నచ్చినటువంటి మరో అంశం, కాలం చాలా తక్కువగా ఉన్నది. తద్వారా, జగత్తు వయసు కొద్ది బిలియన్ల ఏళ్ళయ్యింది. జీవశాస్త్రజ్ఞుల అభిప్రాయం ఏమైనప్పటికీ, కేవలం బిలియన్ల ఏళ్లలో సృష్టి జరిగి ఉంటే జీవపు ప్రారంభానికి సరైన వివరణనివ్వలేమని ఖగోళశాస్త్రజ్ఞులకు తెలుసు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : నిజమే, నక్షత్రాలకు 80 బిలియస్ ఏళ్ళు వెలిగే సామర్థ్యమున్నదని మీరు చెప్పిన అంశం నచ్చింది. ఐతే విశ్వం వయసు 13.8 బిలియస్ ఏళ్ళేనని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. మొదట్నుంచి దీన్ని గురించిన వివాదాలే, ఔనుకదూ?

డా. హాగ్ రాస్ పూర్తిగా కాలిన నక్షత్రాలు కనపడలేదు. ఇంధనం తరిగిన నక్షత్రాలున్నాయి గాని, అవింకా చల్లబడుతూనే ఉన్నాయి. అవింకా చల్లబడుతూనే ఉన్నందున ఈ జగత్తు వయసు చాలా తక్కువని మనము గ్రహించాలి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఇక్కడ ఆదికాండం ఒకటో అధ్యాయంలో, 'దినం' అనే పదాన్ని బైబిలు ఎలా వాడుతున్నదో మీరు చూసినప్పుడు మీకు ఏమనిపించిందో చెప్పండి.

డా. హాగ్ రాస్ మొదటిసారి బైబిలు చూసి ఈ దినముల అర్థాన్ని తెలుసుకోవాలనుకున్నాను. 'అస్తమయమున' 'ఉదయమును' అని వ్రాయబడింది. మూడవదినం, నాల్గవదినం. ఈ మాటలలోని వ్యాకరణరూపం నన్ను ఆకర్షించింది. ఎందుకు ఇలాంటి భాష వాడబడింది. ఆ తర్వాత ఏడవదినాన అస్తమయము, ఉదయములు లేవనే సంగతి గుర్తించాను. ఏడవదినాన్ని గురించి రెండవ అధ్యాయంలో చెప్పబడింది. కనుక ఈ కథ, రెండవ అధ్యాయం, నాల్గవ వచనంతో ముగుస్తున్నదని గుర్తించాలి. దేవుడు విశ్రమించిన ఏడవ దినాన, అస్తమయమును, ఉదయమును లేవనే సంగతి నేను గమనించినపుడు, జీవుల సృష్టి గురించి అక్కడెందుకు చెప్పబడలేదో తెలుస్తున్నదన్నాను. ఆదాము హవ్వల్ని సృష్టించి, దేవుడు సృష్టించడం అపాడు. కనుక దేవుడు విశ్రమిస్తున్నాడు, సహజవిధానాన్ని చూస్తున్నాం. ఐతే, గతంలో దేవుని ప్రమేయమున్నదని తెలిపే అనేక సాక్ష్యాల్ని చూసాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : చర్చలలోను, ఇతర కార్యక్రమాలలోను మేము Dr. Kaiser తోను, మీతోను మాట్లాడుతున్నప్పుడు చూసిన కొందరు పాస్టర్లు ఆయనకు జాబులు వ్రాసారు. దీనిని ఆలకించండి.

“బైబిలునూ, సైన్సునూ గురించిన మహాచర్చ” లోని దృశ్యాలు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఒక పాస్టర్ అడిగిన ప్రశ్నతో ప్రారంభిస్తాను. ఆదికాండం ఒకటీ, రెండు అధ్యాయాలు అక్షరాలా, ఏంచెబుతున్నాయో మనం చర్చిస్తున్నాము, 'దినం' అనే పదానికి అర్థం చెప్పండి. Dr. Kaiser, మీ పుస్తకాల్ని చదివి అతడిలా అన్నాడు, “లేఖనాలపైని విశ్వాసాన్ని బలహీనపరిచే వాదాలను Dr. Kaiser అనుసరించడం నాకు వేదన కలిగిస్తున్నది. వేరు రకం వివరణతో లేఖనాల్ని బలహీనపరచడం, ఎందుకు? బైబిలులోను, పరిణామ సిద్ధాంతాలలోను ఉన్న ఒకే రకం అంశాల్ని కనుగొనేందుకు ఇది సిగ్గుకరం” సైన్సుకు వెలుపల, లేఖనానికి అక్షరాలా అర్థాన్ని చెప్పేందుక్కు ప్రయత్నిస్తున్నానని పలుమార్లు చెప్పిన మీరు వీరి విమర్శలకు ఎలా స్పందిస్తారు?

**డాక్టర్ వాల్టర్ కైసర్:** మంచిది, thank you, John, Thank you, పాస్టర్, నాపైన ఆసక్తిని చూపిస్తున్నందుకు.. బైబిలు నన్ను దీనికి ప్రేరేపించింది. వచనాన్ని అర్థం చేసుకోవాలని ప్రయత్నించాను. నాకు కార్యక్రమపట్టిక లేదు. ప్రభువును తృప్తిపరిచి, ఈ ప్రజల ద్వారా ఆయన చెపుతున్న సంగతుల్ని వినాలి. రచయిత ఉద్దేశ్యాన్ని తెల్సుకోవడానికి నేనెంత సమయాన్ని, శక్తిని ఖర్చు చేసానో మీకు తెలియదు. ఆ ఉద్దేశ్యమే ముఖ్యం. ఆయన 'దినం' అని చెప్పినప్పుడు, నేను జాగ్రత్తగా ఆలోచించి, రచయిత ఏమైనా అంతర్గత సూచనలిస్తున్నాడేమో చూడాలి. దీన్ని గురించిన మొదటి సూచన ఒకటీ, ఐదులో పగటి వెలుగుకూ రాత్రికీ వ్యత్యాసాన్ని గురించి చెప్పాడు. సరే, అది అర్థమైంది. కాలములను, దిన సంవత్సరములను సూచించుటకు జ్యోతులను సృష్టించాడని 1:14 చెప్తున్నది. ఓ, ఇప్పుడున్న ఇరవైనాలుగ్గంటల దినం అదే అయ్యింటుంది. ఆ తర్వాతే దీనినంతటిని సమీక్షించి, దీనిని చేసిన తర్వాత, ముందు ఆరు దినాలలో, సృష్టిని చేసిన తర్వాత,

దేవుడు విశ్రమించాడని వాక్యం చెపుతున్నది. కనుక, వివరణలేదు. ఇది నిజంగా విచారకరం. చింతాకరం. దీనికి నేను వివరణను చెపుతూ, “ఒక దినం అనగా ఒక దినమే”. నాకు తెలుసు, రోజును గురించిన నా ఆలోచనే నిలవాలి” అనను. లేదు, లేదు. దినాన్ని గురించిన రచయిత అభిప్రాయమే నిలవాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఒక దినమనగా ప్రభువు దృష్టిలో వెయ్యి సంవత్సరాలని మోషే చెప్పినట్లుగా మీరు రాసారు. ఐతే, దినమనగా వెయ్యేళ్లని అతడనలేదని కొందరి వాదన.

డాక్టర్ వాల్టర్ కైసర్: అది నిజమే, ఆ విధంగా వాక్యం చెప్పడంలేదు. నేనిక్కడ చెప్తున్న అంశమేమంటే, కీర్తనల గ్రంథంలో, 150 కీర్తనలలో సగం కీర్తనల శీర్షికలు, ప్రారంభ వాక్యాలంత పాతవి. ఇది క్రీస్తుపూర్వం 3వ శతాబ్దపు అనువాదాల్లో కనిపిస్తుంది. వారు కొన్నింటిని అనువదించడం వీలుపడలేదు. ఆ మాటలు పురాతనమైనవి, తొంభయ్యవ కీర్తన ఒకటే మోషే వ్రాసినదని చెప్తున్నారు. ’దినం’ అనే మాటను ఇతడు, వాడిన ప్రకారం చూస్తే, దినం, వెయ్యేళ్ళు అనిపిస్తున్నది. వెయ్యేళ్లని నేరుగా చెప్పలేదు. ఇదింకా ఎక్కువ కాలం కూడా కావచ్చు. నా అంశమేమంటే, గమనించండి. ఈ రచయిత దేవుని సన్నిధిలో నిలిచాడు. అతణ్ణి గౌరవించాలి. కనుక, వివరణ వద్దు, ప్రియ పాస్టర్, నేను వాక్యంతోటి వెల్లదలుస్తున్నాను. దేవుని ఉద్దేశ్యాన్ని వాక్యం వెల్లడిస్తుంది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే, Hugh, Dr. Kaiser మాటల్ని మీరు వివరించాలి, ప్రేక్షకులు దీన్ని జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను. Englishman’s Hebrew concordance గ్రంధాన్ని పరిశీలిస్తే, ’yom’, వయసు అనే పదం బైబిలులో 58 రకాలుగా ఉపయోగించబడినది గమనించగలం. ఈ ఒక్కపదానికి, ఇన్ని రకాల అర్థాలెందుకు? దీనికీ, హీబ్రూ భాషలో లభ్యమౌతున్న పదాల సంఖ్యకూ ఒక సంబంధమున్నది.

ఉదాహరణకు, హీబ్రూ భాషలో దాదాపు ఎనిమిదివేల ఏడొందల మాటలే ఉన్నాయి. ఐతే ఇంగ్లీషు భాషలో మనం చక్కగా వివరించేందుకు ఐదులక్షల మాటలున్నాయి. కనుక, హీబ్రూ పదాల్లో కొన్నిటికి రెండు, మూడు అర్థాలుంటాయి. వాడబడిన సందర్భాన్ని బట్టి అర్థాన్ని గ్రహించుకోవాలి. ముందే చెప్పినట్లు, 'yom' 'వయసు' అనే పదానికి concordance 58 అర్థాలను చెప్పింది.

త్వరగా నాలుగు ఉదాహరణలిస్తున్నాను, పాత నిబంధనలో 'yom' ను ఎనిమిదిసార్లు 'వయసు'గా అనువదించారు. ఉదాహరణకు, "అబ్రాహామును, శారాయును బహుకాలము (yom) గడిచిన వృద్ధులైయుండిరని" వాక్యం చెప్తున్నది. అలాగే, ఆదికాండం 47:28 యాకోబు జీవించిన మొత్తం కాలాన్ని 'yom' గా తెలుపుతున్నది.

నాలుగు సందర్భాలలో బైబిలు 'yom' అనే పదాన్ని "నిత్యము" గా వాడుకున్నది. ఉదాహరణకు, ద్వితీయోపదేశకాండం 5:29; నిత్యమును (యోమ్) క్షేమము కలుగునట్లు వారు నా ఆజ్ఞలన్నిటిని అనుసరించు మనస్సు వారికుండిన మేలు", "నిత్యము" అనగా 'yom' ఈ వచనం "యోమ్ ను" జీవితకాలంగా వాడుకున్నది.

మూడవ ఉదాహరణ 'yom' బహుదినములని అనువదించబడింది. యెహోషువ 24:7 మీరు బహుదినములు "yom" అరణ్యములో నివసించిరి, ఇది అనేక నెలలను సూచిస్తున్నది.

పంతొమ్మిదిసార్లు "చిరకాలం" అని అనువదించబడింది. కీర్తనలు 23:6 చక్కని ఉదాహరణ. నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును. చిరకాలం (yom) యెహోవా మందిరములో నివసించెదను. అనగా నిత్యకాలం.

Hugh, ఈ నాలుగు ఉదాహరణలు “yom” మన భాషలో వేర్వేరు అర్థాలతో వాడబడటం చూపిస్తున్నది. ఆదికాండం మొదటి అధ్యాయంలో, మోషే ఈ పదాన్ని మూడు, నాలుగు అర్థాలతో ఉపయోగించడం గమనించగలము. దీన్ని వివరించండి.

డా. హ్యూగ్ రాస్  సరే, ఆది యందు భూగ్రహంపైన, చీకటి జలముల పైన కమ్మియున్నది. మొదటి దినం, కాంతి కిరణం చొరనీయని వాతావరణాన్ని దేవుడు కాంతి చొరబడేలా చేసాడు. ఐదవ వచనం ఏమంటున్నది? “వెలుగునకు పగలు”, అనగా సూర్యోదయం నుండి సూర్యాస్తమయం దాకా. ఆ తర్వాత నాలుగవ దినాన, కాంతి కొద్దిగానే చొరబడుతూ, సదా మేఘాలతో నిండి ఉన్న ఈ భూమిని, దేవుడు కాంతి అప్పుడప్పుడూ చొరబడేలా మార్చాడు.

మొదటిసారిగా భూమిపైన జీవులు సూర్య, చంద్ర నక్షత్రాలను చూడగలుగుతున్నాము. దేవుడు సూర్య, చంద్ర నక్షత్రాలను వాడుకుని, జంతుల ప్రయోజనార్థం, కాలములను, దిన సంవత్సరాలను ఏర్పరచిన సంగతి చెప్పబడింది. “దినం” అనగా 24 గంటల దినం. తర్వాత ఆదికాండం 2:4 లో, సృష్టివారాన్ని సూచించేందుకు “దినం” అనగా “yom” వాడబడింది. ఈపదం దీర్ఘకాలాన్ని సూచిస్తున్నదనేందుకు దీన్నొక ఉదాహరణగా చెప్పవచ్చు. Bible ను అక్షరాలా తీసుకుంటే చాలదని Kaiser చెపుతున్నాడు. వాక్యాన్ని సదా, అక్షరాలా తీసుకోవాలి. మొత్తం బైబిలు వచనాలను ఎలాంటి విరుద్ధత లేకుండా చదవటం వీలుపడుతుందా? కనుకనే, నేనూ, అతడు, ఆదికాండం ఒకటో అధ్యాయంలోని దినాలు చాలా సుదీర్ఘమైనవని గుర్తించాం. బైబిల్లో వ్యతిరేకత రాకుండా ఉండాలంటే ఇదొక్కటే మార్గం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మీరు చెప్పినదానిలోంచి మరొక ప్రశ్న ఇక్కడ పైకి వస్తున్నది. అస్తమయం, ఉదయమును కలుగగా ఒక దినమాయెను. హీబ్రూలోంచి దీన్ని ఎలా అనువదించారని Dr. Kaiser ను అడిగాను, వివరాల్ని వినండి.

"బైబిలునూ, సైన్సునూ గురించిన మహాచర్చలోని దృశ్యాలు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అస్తమయం, ఉదయంతో కలిపి "దినం" వాడబడిన ప్రతిసారీ, అది మాములు దినమనీ, సుదీర్ఘ దినంకాదని ప్రజలు చెప్తున్నారు. మరి, మీరేమంటారు?

డాక్టర్ వాల్టర్ కైసర్: ఊ, అస్తమయం, ఉదయం, ఈ మాటను అస్తమయంతో ప్రారంభించడం ఆశ్చర్యకరం. ఈ మొదటి సాయంత్రం ఎలా వచ్చింది? మొదటి దినం లేకపోయినా సాయంత్రం వచ్చింది. కనుక, ఆరంభంలోనే ఏదో తప్పు ఉన్నట్లు కనిపిస్తున్నది. ఐతే అస్తమయం, ఉదయం కలిపితే ఇరవై నాలుగంటలు కావటంలేదు. ఏదేమైనా ఇక్కడే మూడు అస్తమయాలు, మూడు ఉదయాలు ఉన్నాయి. ఒకటి, రెండు, మూడు రోజుల తర్వాత దేవుడు నాలుగో రోజును చేసాడు. ఇక్కడ కొంచెం సమస్య ఉంది. ఏడవ దినం ప్రస్తుత కాలం వరకు కొనసాగింది. హెబ్రీ నాలుగు దేవుడు సృష్టిని ముగించి విశ్రమించాడంటున్నది. ఆ అధ్యాయం దాన్ని "SABRATISMOS" "సబ్బాతు" అన్నది. ఇది గ్రీకు భాషా పదం. మనం "సబ్బాతు" అంటున్నాం. దేవుడు సృష్టికార్యాన్ని ముగించి విశ్రమించగా మరొక గ్రీకుపదం 'KATAPAUSIS' వాడబడింది. ఆయన ఆగమన్నాడు. దేవుడు బైబిలులో మూడుసార్లు సృష్టికార్యాన్ని ఆపుచేసి, సృష్టిని జాగ్రత్తగా సిద్ధపరుస్తున్నాడు. దేవుడు సిలువపైన "సమాప్తమైనది" అని చెప్పాడు. తర్వాత ప్రకటన గ్రంథంలో మరొకసారి చెప్పాడు. ఆయన యొక్క సృష్టి కార్యం ముగించబడటం, చరిత్రలో ఆయన పని ముగింపుకు ఇది సూచన. పని ఆపిన మూడు దినాలు

ఇది కొనసాగుతూనే ఉన్నది. మనమాయన విశ్రాంతిలో ప్రవేశింతము. ఐతే, ఏడవదినమున కూడా అస్తమయము, ఉదయాన్ని గురించి ఏమీ చెప్పబడలేదు, కనుక రోజుకు 24 గంటలున్నాయనే వాదన చాలా బలహీనమైనదని నేను నమ్ముతున్నాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : నేను Graduate school లో ఉన్నప్పుడు Dr. Walter Kaiser మాకు ఉపాధ్యాయుడనే సంగతి చాలామందికి తెలియదు. ఆ వీడియోలో లాగానే ఈయన మాకు బోధిస్తుండేవాడు, సగం తమాషాగా, సగం జ్ఞానయుక్తంగా బోధసాగేది. అది అద్భుతం, ఆయనకు బైబిలు గురించిన జ్ఞానం అపారం. అస్తమయం, ఉదయం అనే ఈ అంశాన్ని గురించి వివరించమని అడిగాను. మీరు క్రైస్తవేతరులుగా ఉన్నప్పుడు. బైబిలు చదవడం ప్రారంభించిన కాలంలో, ఇది అబద్ధంకాదనీ నిజమనీ నమ్మేందుకు ఈ వచనం మీకు ఎంతగానో సహాయపడింది. ఈ అంశాన్నెలా గుర్తించారు?

డా. హ్యూగ్ రాస్ ఆదికాండం, ఒకటో అధ్యాయంలోని "భూమి" "ఆకాశం" "దినం" అనే పదాలకు అవి వాడబడిన సందర్భాలను బట్టి వివిధ అర్థాలు ఉన్నాయనే సంగతిని నేను కనుగొన్నాను. అస్తమయం, ఉదయానిక్కూడా ఇది వర్తిస్తుందని గ్రహించాను. దీని అర్థం ఏమిటా అని తికమకపడిపోయాను. అస్తమయం, ఉదయాలుగా రోజులు విభజింపబడి ఉన్నందున రెండవ, మూడవ, నాలుగవదినాల కాలం తక్కువ. అనగా దినం యొక్క ప్రారంభాన్ని దినం యొక్క అంతాన్ని ఇక్కడ వాక్యం తెలుపుతున్నది.

ఏడవ దినానికి ఇలాంటి వివరణ లేదని గ్రహించాను. అస్తమయమును, ఉదయమును అని రెండుగా విభజింపబడటం నాకెంతో ఆశ్చర్యం కలిగించింది. ఎందుకలా వ్రాయబడింది? ఇక్కడ చెప్పబడిన దినంలో ఏదో ప్రత్యేకత ఉన్నదని. ఈ వచనం మనకు మర్మగర్భంగా సూచిస్తూ ఉన్నదా? ఆ కారణం వలన, అస్తమయం,

ఉదయం దీనిలో లేనందున, మనం ఇంకను ఏడవ దినంలోనే ఉన్నామని తెలుసుకోవాలి. ఏడవదినంలోనే ఉన్నామని తెలిపే పలు వచనాలు బైబిలులో ఉన్నాయని Kaiser చెప్పాడు. దేవుడు భవిష్యత్తులో మరల దీనిని నూతనంగా సృష్టిస్తాడు. ఐతే ప్రస్తుతం సృష్టి కార్యాన్ని ఆపుచేసి విశ్రమించాడు.

ఇది ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక్కడ మనం దేవుణ్ణి పరిశీలించగలం. ఎందుకంటే సృష్టికార్యాన్ని ఆపుచేసానని దేవుడు ఇక్కడ చెపుతున్నాడు. కనుక సైన్సులో మానవ యుగంలో సహజ మార్పుల్ని చూడగలం. ఐతే మానవ యుగానికి ముందు, దేవుడు ప్రమేయం కల్పించుకున్న అనేక ఉదాహరణల్ని చూడగలం. ఖగోళశాస్త్రజ్ఞులంగా, ప్రకృతి శాస్త్రజ్ఞులంగా మానవాళికి ముందు, మానవాళికి తర్వాత జరగబోయే నాటకీయమైన వ్యత్యాసాన్ని మనం చూడగలము. ఇది, బైబిలులోని దేవుడే సమస్తానికి సృష్టికర్తయని తెలిపేందుకు బలమైన సాక్ష్యం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ప్రియులారా! ఈనాటి కార్యక్రమం మీకు నచ్చినందనుకుంటున్నాను. వచ్చేవారం దీనిని కొనసాగిద్దాం. వచ్చేవారం తప్పక చూడండి. ఎందుకు? ఎందుకంటే, ఆదాము, హవ్వలను దేవుడు సృష్టించిన ఆరవదినాన్ని మనము పరిశీలించబోతున్నాము. ఆరవదినాన జరిగిన ఎనిమిది, పది సంఘటనలు దాన్లో ఉన్నాయి. వాటినన్నిటిని మనం ధ్యానించబోతున్నాము, ఆ తర్వాత మీకొక ప్రశ్న ఉన్నది; ఇక్కడ చెప్పిన సంఘటనలన్నీ ఇరవై నాలుగు గంటలలో జరిగాయా? లేక ఇది జరిగేందుకు ఇంకా ఎక్కువ కాలం పట్టిందా? నాలుగవ దినాన్ని కూడా పరిశీలిద్దాము. నాలుగవ దినాన దేవుడు, సూర్యుడిని, చంద్రుడుని, నక్షత్రాలను సృష్టించాడా? లేక బైబిలు మరొక రకంగా చెపుతున్నదా? “ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృష్టించెననే” ఆదికాండం మొదటి వచనాన్ని ఇది తెలుపుతున్నదా? భాషాపండితుల

అభిప్రాయాలను చర్చించబోతున్నాము. ఈ సమాచారం మీకు నచ్చుతుందనుకుంటాను. ఆ ప్రోగ్రాంను తప్పకుండా చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org